RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 262 పేజీలు - 08 శుక్రవారం 15 ఆగస్టు 2025

## సింగపూర్ తెలుగు సభలకు కెటిఆర్‌కు ఆహ్వానం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్14:** సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీ-ఆర్ అంగీకరించారు.

## ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి

# గర్వకారణం

- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్య్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల వల్లే మిగతా2లో...

## వర్షాలపై అప్రమత్తంగా

# ఉండండి

### తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి

### సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

### రెవెన్యూశాఖ మంత్రి




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్14:** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర

# తిరగరాశాం

### కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు

### జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం



**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 14:** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు మిగతా2లో...




## సిఎం రేవంత్‌తో అండెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ


## ఇవిఎంలను తెచ్చిందే

# రాజీవ్ గాంధీ

### మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్14:** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని మిగతా2లో...




## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

### భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు

### సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు

## ఎన్నికల సంఘానికి

# గట్టి దెబ్బ

- తొలగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఓట్ల తొలగింపుపై తాము ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని వాదించిన భారత ఎన్నికల సంఘానికి(ఈసీ) సుప్రీం బుధవారం గట్టి కౌంటర్ ఇచ్చింది. బీహార్‌లో ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను కారణాలు పేర్కొంటూ ఆగస్టు 19లోగా ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈసీని ఆదేశించింది.ప్రతి ఓటరుకు అందుబా టులో ఉండేందుకు వీలుగా ఈ 65 లక్షల పేర్ల జాబితాను ముద్రించాలని కూడా ధర్మాసనం ఈసీని ఆదేశించింది. ఈసీ తప్పిదం వల్ల తమ పేర్లు ఓటర్ల జాబితాలో కోల్పోయిన వారు ఆధార్ కార్డుల కాపీని జతచేసి తమ క్లెయిమ్‌లు సమర్పి ంచవచ్చని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

## మైనస్‌లోకి తెలంగాణ

# ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్14:** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు-దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని మిగతా2లో...



## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

### డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం

### ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పంధం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్14:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసు మిగతా2లో...

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

### అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




**తొలి అక్షరం/నాగపూర్,ఆగస్ట్14:** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని మిగతా2లో...

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

(మొదటి పేజీ తరువాయి)


జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# మచైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి



**తొలి అక్షరం/శ్రీనగర్: ఆగస్టు 14:** జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 22 మంది మృతి చెందారు. కిష్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్రకు వెళ్లే దారిలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి 22 మంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. 65 మందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి పేజీ తరువాయి)



శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్ప ందన ఇదని, దీనితో మన సాయుధ దళా లు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించామని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగా లను గుర్తుచేశార న్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణ ంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

- భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
- సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు

**తొలి అక్షరం/శ్రీనగర్: ఆగస్టు 14:** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ-గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటున్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదల తో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు.



అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# ఎంజీఎం హైస్కూల్లో ముందస్తు గోకులాష్టమి వేడుకలు



తొలి అక్షరం/గణపురం ఆగస్టు 14: : గణపురం (ము)చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్లో హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినం శ్రావణమాసం కృష్ణపక్షంలో వచ్చే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులను కన్నయ్య రూపంలో, గోపికల వేషధారణతో చిన్నతనంలో కృష్ణుడు అల్లరి పిడుగుగా, వెన్నదొంగగా, ఉట్టికొట్టే విధానం, చిలిపి చేష్టలతో జీవిత పరమార్ధాన్ని తెలిపిన తీరును ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లల వేషధారణ చూసి మురిసిపోతూ పాఠశాల యాజమాన్యం కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు, సమాజానికి తెలియజేసే విధంగా చేసిన చొరవకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఈ పండుగ భిన్నత్వంలో ఏకత్వం నింపే సామాజిక ఉత్సవం అని, గోపబాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మసంరక్షకుడిగా, ఎన్ని పాత్రలు పోషించిన అంతా లోక కళ్యాణం కోసమే అని తెలియజేస్తూ,మన దేశ సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు, పండుగ రీతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, విద్యతోపాటు, సర్వతోముఖాభివృద్ధి పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా పాఠశాల నడపబడుతుందని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు,విద్యాభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాయికల్ గ్రామ భద్రతకు కొత్త అడుగు

**- రూ. 2 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు**

**సీసీ కెమెరాలను ప్రారంభించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ**

**గ్రామ భద్రత కోసం ముందడుగు వేసిన రాయికల్ శ్రీనివాస్**

**హైవే పక్కన ఉన్న రాయికల్‌లో భద్రతా చర్యలు బలోపేతం..**





తొలి అక్షరం/ఫరక్ నగర్ ఆగస్టు 14: ఫరక్ నగర్ మండల్ లోని రాయికల్ గ్రామంలో ఇటీవల వరుసగా జరిగిన దొంగతనాల ఘటనలతో గ్రామ ప్రజల్లో భయాందోళన వాతావరణం నెలకొన్నది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామానికి ఎల్లప్పుడూ అండగా నిలిచే గ్రామ నివాసి కాంగ్రెస్ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్, స్వయంగా రూ. 2,00,000 వ్యయంతో గ్రామమంతా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్‌కుమార్ విచ్చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. "హైవే పక్కన ఉన్న రాయికల్ గ్రామం ఎల్లప్పుడూ రద్దీగా ఉండడం వల్ల భద్రతా చర్యలు అత్యవసరం. సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు.గ్రామ ప్రజల తరపున, గ్రామ భద్రత కోసం విశేషంగా సహకరించిన రాయికల్ శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ సర్పంచ్ దిద్దుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మహిళా సంఘం నాయకురాలు యశోదమ్మ మరియు వాళ్ళ బృందం, ఎర్రోళ్ల యాదయ్య , మహమ్మద్ సమద్, వార్డు మెంబర్ మెకానిక్ శంకరయ్య, ఒళ్ళు శేఖర్ రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య, నూకల రామచంద్రయ్య, పాండు గౌడ్, బాసుపల్లి యాదయ్య, బ్యాగరి యాదగిరి, బ్యాగరి చిన్నయ్య, మాసగళ్ల చెన్నయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, గడ్డపు కృష్ణయ్య, డీజే వేణు, బాలు, ప్రశాంత్, సందీప్, అభి, కారోబర్ యాదయ్య, పాషా, బాసుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ హక్కుల పోరాట సమితి,గిరిజన విద్యార్థి సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా ఇస్లావత్ క్రిష్ణ నాయక్ ని,మరియు గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్ మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం మండల అధ్యక్షులు మాలోత్ పరమేష్ , ఎల్హెచ్పిఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షులు వడ్త్యా భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి ధీరావత్ స్వామి, కార్యదర్శి రాహుల్ నాయక్,యువజన విభాగం ధీరావత్ అవినాష్ ఉపాధ్యక్షులు, మేఘవత్ శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్, మలోత్ జేతిరామ్ ప్రధాన కార్యదర్శి, గిరిజన విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధీరావత్ జయరాం నాయక్, ధీరావత్ నర్సింహ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తు కార్యచరణని, డిమాండ్ ను చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు లింగ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, ఎల్హెచ్పిఎస్ రమేష్ నాయక్,జి వి ఎస్ జిల్లా నాయకులు అరుణ్ నాయక్, దేవేందర్ నాయక్, హరి మోహన్ నాయక్,పండు నాయక్, భాస్కర్ నాయక్, వెంకట్ నాయక్ మేడ్చల్, రాజు నాయక్, రమేష్ నాయక్,రాజు, శ్రీను, రమేష్, కోటి, నను, రాహుల్, సంజయ్, జేతురం,తిరుపతి,నరసింహ, నరేష్ నాయక్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలకు నూతన పోలీస్ సర్కిల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్...

**● శాంతి భద్రతల బలోపేతమే ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్**




తొలి అక్షరం/గణపురం ఆగస్టు 14: ఈరోజు గురువారం గణపురం మండలం కేంద్రంలోనిపోలీస్ స్టేషన్లో నూతన పోలీస్ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గారు,ఎస్పీ కిరణ్ కరే గార్లతో కలిసి ప్రారంభించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ మాట్లాడుతూ "ప్రజల శాంతి భద్రతల బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందనీ,నూతన సర్కిల్ ఏర్పాటుతో చట్ట పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుంది" అన్నారు.ఈ సర్కిల్ పరిధిలో గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల పోలీస్ స్టేషన్లు ఉండనున్నాయని తెలిపారు.ఈ నూతన సర్కిల్ కి చెన్నమనేని కరుణాకర్ రావు గారిని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ప్రభుత్వం నియమించింది అని ఇన్స్పెక్టర్ గారికి ఎమ్మెల్యే జీఎస్సార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు






తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 14: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం టీచర్స్ కాలనీలోన ఢిల్లీ వరల్డ్ స్కూల్లో బుధవారం నా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, సత్యభామ, రాధ, గోపికల వేషధారణలతో నృత్యాలు చేస్తూ ఎంతో అలరించారు. శ్రీకృష్ణుని పుట్టుక ,కృష్ణ లీలలు, గోపికలతో ఆటలు, కంసుడు సంహారం మొదలైన వాటిని అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే శ్రీకృష్ణునిపై భక్తితో విద్యార్థులు ఎన్నో భక్తి గేయాలను పాడుతూ ఎంతో గొప్పగా ఉపన్యాసాలతో అక్కడున్న వారిని ఆకట్టుకున్నారు. వారి ప్రదర్శనలకు మంత్రముగ్ధులైపోయారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి మాట్లాడుతూ....శ్రీకృష్ణుని జన్మదినం భద్రపద మాసంలో కృష్ణ పక్ష అష్టమి తిథి న జరుపుకుంటామని, విష్ణువు ఎనిమిదవ అవతారంగా ధర్మరక్షణ, దుష్టశిక్షణ కోసం భూమి పై అవతరించాడని, ఆరోజు భక్తులు ఉపవాసం చేసి రాత్రి 12 గంటలకు శ్రీకృష్ణుని జన్మోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని వివరించారు. విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు అలవర్చేలా ఈ కార్యక్రమాలు తోడ్పడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఆర్ సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 14: మహబూబాబాద్ జిల్లా, ఖమ్మం కమిషనరేట్‌కి చెందిన ఎస్ శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన టి రామచందర్ రావు ఇద్దరు పోలీసు అధికారులు1990 బ్యాచ్ కి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఆర్ ఎస్ఐ గా పదోన్నతి పొందారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కని అందజేశారు. ఎస్పీ,పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్పీ వారందరికీ కొత్త పదవుల్లో వారు మరింత నిబద్ధతతో, సమర్థతతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందన,నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ్ ప్రతాప్,ఆర్ఐ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సు విజయవంతం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సు విజయవంతం. అనంతరం పేద వర్గాల ఆశాజ్యోతి వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పీఎస్), చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి (సిపిహెచ్పీఎస్),ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగతో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,సీనియర్ నాయకులు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు


# శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పరామర్శ, నిత్యవసర వస్తువుల పంపిణీ



తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 14: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన దడిగల పద్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు బియ్యం అందించడం జరిగింది, ఆకుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది, యూత్ వ్యవస్థాపకులు కుదుర్ల నాగరాజు, అన్నారు అధ్యక్షుడు కుదుర్ల అర్జున్, ఉపాధ్యక్షుడు నజీర్, ఉపాధ్యక్షుడు రంజాన్, దడిగల సందీప్, సుఫీ, దుండి సారయ్య, లింగన్న, యాకన్న, బండారి ఉప్పన్న, కొత్త జెన్నయ్య, బిక్షం, కృష్ణయ్య, భాష, వెంకన్న, సురేష్, శ్రీను ,యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగా ఏర్పాటు చేసిన అండర్ బ్రిడ్జి లోతు నీళ్లలో కడేద్దు మరణం.

**- అన్నిటి పర్యంతంలో రైతు బైరు ఎల్లయ్య.**





తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 14: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద బైరు.ఎల్లయ్య దుక్కిటేద్దు చేను పనుల నిమిత్తం వెళుతుండగా లో లెవెల్ బ్రిడ్జిలో అధికంగా నీరు ఉండడంతో ఎద్దు దాటే క్రమంలో కడుపులో ఇనుప రాడ్లు, బలంగా గుచ్చుకోవడంతో ఊపిరి ఆడక దుక్కిటేద్దు అక్కడికక్కడే మరణించింది. దీని విలువ సుమారుగా 60 వేల రూపాయలు ఉంటుంది. కాంట్రాక్టుల అరకోర పనులే దీని అంతటికి కారణం అంటున్న అన్నదాత. లో లెవెల్ బ్రిడ్జిలో నీరు నిలవడం వల్ల అన్నదాతలు పశువులు చేను పనుల నిమిత్తం వెళ్లడానికి ప్రతి రోజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ రైతులు తెలుపుతున్నారు.

# వర్షాకాలంలో పశువులను కాపాడుకోవాలి: పశు వైద్యాధికారి సౌమ్య



తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 14: బారీ వర్షాల నేపద్యంలో పశుసంపద అయిన ఆవులు,గేదెలు, మేకలు,గొర్లు మొదలగు వాటి రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి సట్ల సౌమ్య గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. పశువులను, మేకలు, గొర్రెలను లోతట్టు ప్రాంతాల్లో ఉంచకుండా, చెట్ల కింద పశువులను కట్టేయకూడదని ఉరుములు మెరుపుల సమయంలో పిడుగులు పడి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది.మరియు కరెంటు తీగలకు, పోళ్లకు దూరంగా ఉంచాలని మండల రైతులకు ఆమె సూచించారు.

# పుట్టినరోజు వేడుకలలో చిన్నారిని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.**

తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 14:వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సాయిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేడిద సంజీవరెడ్డి వారి మనుమని పుట్టినరోజు వేడుకకు హాజరై కేక్ కట్ చేయించి ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ లావుద్య తిరుమల్ చౌహాన్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, పత్తిపాక మాజీ ఎంపిటిసి బండారుపల్లి శ్రీనివాస రావు, సాయిరెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ఓరుగంటి రాములు,బిచ్య నాయక్, పెండ్లి యాకయ్య,పెండ్లి మల్లయ్య,పెండ్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ చైర్మన్ మారం రాము



తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 14:వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బొల్లెపెల్లి రామస్వామి, కీ.శే. యశోద, దంపతుల కుమార్తె బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ వారి, చెల్లెలు భావన, తో గోపాలరావు, ల వివాహ వేడుకకి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన. నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, రావుల భాస్కర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, సురేష్, ఈదునూరి వెంకన్న, దేవనబోయిన వీరభద్రయ్య, డోలి రవి, బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, బోనాల హరీష్, పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రుక్మిణి- రవీందర్ రెడ్డి దంపతులు.



తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 14:వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బొల్లెపెల్లి రామస్వామి, కీ.శే. యశోద, దంపతుల కుమార్తె బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ వారి, చెల్లెలు భావన, తో గోపాలరావు, ల వివాహ వేడుకకి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన. నెక్కొండ మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి రుక్మిణి, ఈదునూరి యాకయ్య, సైదా, కందిక చెన్నకేశవులు, కళ్యాణి, పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం అందచేత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బీసీ కాలనీ ఐదో వార్డులో బందరపు యాదగిరి కూతురు వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, కార్యదర్శి ములుగు నరసింహ పాల్గొన్నారు.


## తగ్గితే భారత్ ఎందుకు అవుతుంది



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: ఓవైపు అమెరికాతో వాణిజ్య యుద్ధం.. మరోవైపు దాయాది పాకిస్థాన్తో సరిహద్దు సమరం.. మరోవైపు బంగ్లాదేశ్, చైనా, నేపాల్తో సమస్యలు అయినా భారత్ ఒక్క అడుగు కూడా వెనక్కి తగ్గడం లేదు. అభివృద్ధి వైపు దూసుకెళ్లే క్రమంలో.. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకునే విషయంలో భారత్ ఎక్కడా తగ్గడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా అమెరికా ఆర్థికమంత్రే స్పష్టం చేయడంతో ఇప్పుడు భారతీయులందరూ "జయహో భారత్" అని నినదిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పెద్ద రావులపల్లి వాస్తవ్యులు ఆరాల లక్ష్మి ఆంజనేయులు దంపతుల కూతురు ప్రత్యూష-సందీప్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వివాహ వేడుకలో దండెం ప్రభాకర్,సంజీవరెడ్డి,లోకదాసు ఉప్పలయ్య,మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## చింతలపాణి శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపాణి శ్రీనివాస్ రెడ్డిని వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేశ్, మొరిగాడి వెంకటేష్, పంతం కృష్ణ, కొలుపుల హరినాథ్,పాశికంటి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి సరాబు సంతోష్, మధు, శ్రవణ్, ఫయాజ్, బాలరాజు, జమాల్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: సిపిఐ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గల గుర్రం యాదగిరి రెడ్డి విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమాని హరిశ్చంద్ర, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శులు బత్తిని నరేష్, మహ్మద్ నయీమ్ , మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, గాజుల సిద్ధులు, మారుపాక అంజయ్య, సిపిఐ సీనియర్ నాయకులు సుల్తాన్ పురుషోత్తం,పంజాల వెంకటేష్, మజ్జిగ నరసయ్య, కాలే యాదగిరి, విద్యార్థి నాయకులు ఉప్పల క్రాంతి, యాస సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తకు సోషల్ సామ్రాట్ పురస్కారం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: సామాజిక రంగాల్లో స్వచ్ఛంద సేవలు అందిస్తున్నందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంకు చెందిన సామాజిక కార్యకర్తకు సోషల్ సామ్రాట్ అవార్డు - 2025కు ఎంపికయ్యారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందిస్తున్న అవార్డులను 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 17వ తేదీన హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంకు చెందిన గంగదారి సుధీర్ కుమార్ హైదరాబాద్ లో అందుకోనున్నారు.ఈ అవార్డుకు ఎంపికైనందుకు పలువురు మిత్రులు, నాయకులు అభినందించారు.

## ఆకస్మికంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన యన్‌డిసి ప్రోగ్రాం ఆఫీసర్ సుమన్ కళ్యాణ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడుర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించిన యన్.డి.సి ప్రోగ్రాం ఆఫీసర్ సుమన్ కళ్యాణ్.24 గంటల వైద్యం అందించాలి. ప్రజలకు అందుబాటులో పర్మినెంట్ డాక్టర్ ను నియమించాలి.పూర్తి స్థాయిలో వైద్య సింబంధిని నియమించాలి.నిరంతరం ప్రజల పక్షాన మాట్లాడేది కమ్యూనిస్టులే.సమస్యలను అధికారి దృష్టికి తీసుకుపోయిన సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్.


## ఘనంగా భారత స్వాంతంత్ర్య దినోత్సవం వేడుకలు

**స్వాంతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లను పరిచిలించిన (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 14: గురువారం జిల్లా (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ పట్టణం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగనున్న 79,వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు అందుకు తగిన విధంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు అతిథులకు ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వేడుకలకు హాజరయ్యే స్వాంతంత్ర్య సమరయోధులకు, అతిధులు, ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సమకూర్చాలని,వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించి స్టాల్స్ ను సిద్ధం చేయాలని, సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్కరు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డి.ఈ.ఓ డా. రవీందర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి మరియన్న, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్,తహసిల్దార్ రాజేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ ఒగ్గు కళాకారుడు బీర్ల బుచ్చయ్యకి ఘన నివాళి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఒగ్గు కళాకారుడు బీర్ల (కోరే) బుచ్చయ్య గురువారం రోజు ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు.ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బుచ్చయ్య మరణం ఒగ్గు కళామండలికి తీరని లోటుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కురుమ సంగం ప్రధాన కార్యదర్శి బండ శివాజీ, నాయకులు పంజాల నర్సయ్య, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, ఎలగందుల సైదులు, కోరే పాండు, కొంగరి పరుశరాములు, రంగ పరుశరాములు, పంజాల కాశీనాథ్, కోరే అశోక్, బండ సత్తయ్య, పోలేపాక నరేశ్, తొండల అనిల్, కోరే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ భేటీ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి నేతృత్వంలో విజయవాడలో సమావేశం కావడం జరిగింది.ఈ సందర్భంగా వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల పెన్షన్ల పెంపు మరియు ఇతర డిమాండ్ల పరిష్కారం గురించి మంద కృష్ణ మాదిగ మహేష్ కుమార్ గౌడ్ తో చర్చించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగులకు రూ .ఆరువేల రూపాయలు (6000) పెన్షన్ అలాగే వృద్ధులు , వితంతువులు మరియు ఇతర పెన్షన్ దారులకు పెన్షన్ రూ,, నాలుగు వేలు (4000) మరియు పూర్తి కండరాల క్షీణత కలిగిన వాళ్లకి రూ 15,000 పెన్షన్ ఇస్తున్న విషయాన్ని మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు మరియు చేత పెన్షన్ దారులకు నేటికీ పెన్షన్ పెంచలేదని విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే తెలంగాణలో వికలాంగులకు రూ 6000 మరియు వృద్ధులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ 4000 అలాగే పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ,,15,000 ప్రభుత్వం ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ విషయమై చర్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇప్పించాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులను వెంటబెట్టుకొని వచ్చి కలుస్తామని మంద కృష్ణ మాదిగ తెలిపారు. సెప్టెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు రావాలని మహేష్ కుమార్ గౌడ్ ని మందకృష్ణ మాదిగ ఆహ్వానించారు.

## ఉద్యోగ మేళ



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్ట్ 14: జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్/ గర్ల్ గా పనిచేయుటకు పదవ తరగతి ఆ పైన చదివిన అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది:18.8.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు.అర్హత ఆసక్తి కల్గిన అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళా కు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సందర్భంగా పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ యం.భాస్కర్ ఫోన్ నెం. 9398991458 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి, రాఘవాపురం గ్రామాల్లో నివసిస్తున్న సుంకిశాల చంద్రమ్మ,కాటం మల్లేష్ లు గత కొన్ని రోజులుగా అనారోగ్యం బాగా లేక చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీ ఆర్ ఎస్ నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో మృతుల కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ శాఖ బీఆర్ఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మేడి వెంకన్న, దంతూరి యాదగిరి, దంతూరి వెంకన్న, సుంకిశాల ఎల్లయ్య, పంది రవీందర్, నిమ్మల అశోక్ రెడ్డి, ఏష బోయిన నరసింహ , కిష్టయ్య, అంజయ్య, పరమేష్,తుమ్మలగూడెం భరత్, బాకీ శ్రీధర్, కొంపెల్లి వెంకటేష్, మరాటీ నరసయ్య, మహమ్మద్ రహీం, వడ్డెబోయిన యాద నర్సయ్య, మారుపాక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు-స్వాతంత్ర్య దినోత్సవమే కాదు బాధ్యత కూడా

**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 14:** 1947 ఆగస్టు 15 ఉదయం, సూర్యోదయంతో పాటు ఒక కొత్త దేశం జన్మించింది. అది కేవలం బ్రిటిష్ పాలన ముగిసిన రోజు కాదు అది కోట్ల మంది కలల సాకారమైన రోజు. భరతమాత సంకెళ్ళు తెగినరోజు. రక్తం, కన్నీళ్లు, త్యాగం, మరియు నిరంతర పోరాటం మన జెండా ఎగిరిన ప్రతి గాలి తాకిడిలో దాగి ఉంది. **స్వాతంత్ర్యం – పోరాటం వెనక గాథ** 1857: మొదటి స్వాతంత్ర్య సమరం – మంగళ్ పాండే, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి ఆనాటి వీరులు మొదటి దీపం వెలిగించి స్వాతంత్ర్య సమరానికి ఊపిరిపోసారు. తరువాత కాలంలో గోపాలకృష్ణ గోఖలే గారి నాయకత్వంలో మితవాదం, లాల్,బాల్, పాల్ లాంటి ఏందోరో నాయకత్వంలో అతివాదా ఉద్యమం చేస్తూ స్వాతంత్ర్య కాంక్షను సజీవంగా ఉంచగలిగినారు. తరువాత కాలంలో 1920–1942: గాంధీజీ అహింసా యాత్ర, సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం సామాన్యుడి చేతిలో స్వాతంత్ర్య దీపం పెట్టిన క్షణాలు. అఖిల భారత త్యాగం: భగత్ సింగ్, చంద్‌శేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో యోధులు తమ ప్రాణాలను అర్పించారు. **స్వాతంత్ర్యం – కేవలం గతం కాదు** మనకు స్వేచ్ఛ వచ్చింది, కానీ అది సరిహద్దు రక్షణ, చట్టం, సమాజం, ఆర్థికాభివృద్ధి, సమానత్వం అన్న బాధ్యతలను కూడా ఇచ్చింది. స్వాతంత్ర్యం అనేది పాస్‌పోర్ట్ లాంటి విషయం దాన్ని సురక్షితంగా ఉంచాలి, ప్రతి తరం దాని విలువను అర్థం చేసుకోవాలి. **నేటి సవాళ్లు – కొత్త యుద్ధరంగం** ఈ రోజుల్లో మన శత్రువు తుపాకీ పట్టుకుని ఉండకపోవచ్చుబీ అవినీతి, అసమానత్వం, పర్యావరణ సంక్షోభం, అజ్ఞానం – ఇవే మనతో యుద్ధం చేస్తున్నాయి. **ఈ పోరాటంలో గెలవడానికి:** 1. విద్య – ప్రతి భారత పౌరునికి నాణ్యమైన విద్య. 2. పౌర బాధ్యత – ఓటు వేయడం, చట్టం, ప్రాథమిక విధులు అంతఃకరణ శుద్ధితో పాటించడం3. సహజ వనరుల సంరక్షణ రాబోయే తరాల కోసం మన కర్తవ్యం. **జెండా ఎగరడం అంటే...** జెండా ఎగరడం అంటే కేవలం ఆ రోజుకు పూలు వేసి మర్చిపోవడం కాదు. అది మన దేశానికి ఇచ్చే వాగ్దానం "నేను ఈ మట్టిని, ఈ గాలిని, ఈ ప్రజలను కాపాడతాను, గౌరవిస్తాను." అని మాట ఇవ్వడంస్వాతంత్ర్యం జీవించాలి15 ఆగస్టు ఒక జ్ఞాపక దినం కాదు అది ఒక నిరంతర కర్తవ్యం గుర్తుచేసే రోజు. మన స్వేచ్ఛని మన చేతులారా బలహీనపరచకూడదు. మన మాటలు, మన పనులు, మన నిర్ణయాలు ఇవన్నీ దేశానికి గౌరవం చేకూర్చేలా ఉండాలి. "స్వాతంత్ర్యం కోసం పోరాడినవారు మన గతాన్ని నిర్మించారు. దాన్ని కాపాడే మనం రాబోయే తరాల భవిష్యత్తు నిర్మించాలి."నరసింహుల పేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చోడవరపు శ్రీనివాస్




# స్వయం ఉపాధిలో యువత ముందుండాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్**

**జిల్లేడు చౌదరిగూడలో ఏవిఎం ఆన్లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన మురళీకృష్ణ యాదవ్**





**తొలి అక్షరం/జిల్లేడు చౌదరిగూడ, ఆగస్టు 14:** నేటి పోటీ ప్రపంచంలో యువత స్వయం ఉపాధిలో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో రావిర్యాల గ్రామానికి చెందిన రవి నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎం ఆన్లైన్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ఆన్లైన్ సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా వృద్ధులకు, వికలాంగులకు, విద్యార్థులకు, రైతులకు అవసరమయ్యే సేవలను ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. మెరుగైన సేవలు అందిస్తూ వినియోగదారుల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హఫీజ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బంగారు రాములు, వెంకటేష్, జబ్బార్, బాబు రావు, నీల నర్సింలు, హన్మంత్ రెడ్డి, ఆక్రమ్, గోపాల్, శ్రీశైలం, రాములు, మాణయ్య, రవి, శేఖర్, రాంచంద్రయ్య, ఇస్మాయిల్, పాండు, జహంగీర్, రాములు, అజ్మీర్, నర్సింలు, మల్లేష్, నరేష్ గౌడ్, హనుమంత్, శివరాజ్, వినోద్, రాం చరణ్, శేఖర్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.ద

# 30వ వార్డు పహడినగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న భువనగిరి మున్సిపల్ కమిషనర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 30వ వార్డు పహడి నగర్ లో వర్షం పడినప్పుడు రోడ్డుపై నీరు చేరి ఇండ్లలోకి వెళ్తున్నాయని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ లయిక్ అహ్మద్ మున్సిపల్ కమిషనర్ కి తెలపడం జరిగింది. వారు అట్టి సమస్యపై గురువారం రోజు వార్డులో పర్యటించి ఇట్టి సమస్యను పరిశీలించి పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏఈ సురేష్ కి సూచించడం జరిగింది. ఈ సందర్భంగా లయిక్ అహ్మద్ మాట్లాడుతూ వర్షం పడినప్పుడల్లా మక్కా మసీదు వెనుక భాగంలో ఉన్న ఇండ్లలోకి వర్షం నీరు వెళ్తుందని దానివల్ల ఇంట్లో ఉన్న ప్రజలు రాత్రి పూట పడుకోలేని పరిస్థితి ఉన్నదని అన్నారు. ఇట్టి సమస్యను గతంలో కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లినామని కానీ పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మరియు నాయకులు ఎండి జబ్బార్, ఎండి మజాహర్, ఎండి చాంద్, అర్థం నవీన్ కుమార్, ఆగయ్య,తులసి నారాయణ, సయ్యద్ ఆరిఫ్ మున్సిపల్ ఏఈ సురేష్ పాల్గొన్నారు.

# బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు అమలు చేయాలి

**• సిపిఎం జిల్లా నాయకులు ఆకుల రాజు**



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 14:** మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగింది, సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్,,ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం అసెంబ్లీ తీర్మానం చేసింది, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి 8మంది ఎంపీలు గెలిచారు ,ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారు,బీసీ ని ముఖ్యమంత్రి చేస్తానని అసెంబ్లీఎన్నికల్లోప్రకటించిన బిజెపికి, బీసీ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి గారితో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తుందని, రాబోయే రోజుల్లో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, కావటి నర్సయ్య, జల్లే జయరాజు, మోడెం వెంకటేశ్వర్లు, నీరుటి జలంధర్, తాడబోయిన శ్రీశైలం, అల్లుగొండ సావిత్ర,జాటోత్ వెంకన్న,సోమరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


# షాద్ నగర్‌లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనంద ఉత్సాహంతో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపిక వేషధారణలతో అందరిని అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సల్తాన పండగ విశిష్టత ను తెలియ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూశ్రీకృష్ణుడు దేవకీ మాతకు 8వ సంతానంగా, ఎనిమిదవ తేదీన శ్రీకృష్ణుడు జన్మించాడు. సంస్కృతంలో జన్మా అనే పదానికి జననం అని అర్థం అలాగే అష్ట అంటే ఎనిమిది. 8వ సంఖ్యకు శ్రావణ మాసంలో కృష్ణపక్షం వస్తుంది. వీటన్నింటి కారణంగా శ్రీకృష్ణుడి పుట్టిన రోజుకు కృష్ణాష్టమి అనే పేరు వచ్చింది.. అని వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత జిల్లాగా మార్చాలి

**కుష్టు వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ చికిత్స అంధించి మహబూబాబాద్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్.**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 14:** గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న లేప్రసి నోడల్ సూపర్ వైజర్స్ కి కుష్టువ్యాధికి సంభంధించిన రికార్డుల నిర్వహణ,రిపోర్టింగ్ పై ఏర్పాటు చేసిన సమావేశములో ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జాతీయ పరిశీలక బృందం జిల్లాను సందర్శించనున్నట్లు సింపుల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో వున్నటువంటి 7 రికార్డులను సక్రమముగా నిర్వహించాలని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని పేర్కొంటూ, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసి ,ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, ఎల్లయ్య, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, నోడల్ సుపెర్వైసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి వద్ద ప్రవహిస్తున్న వరద

**• ఎస్సై రామచంద్రయ్య తదితర సిబ్బంది బందోబస్తు**

**తొలి అక్షరం/ఫరూక్నగర్ , ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని నాగులపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో వరద పొంగుతుండడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. షాద్ నగర్ నాగుల పల్లి గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి పోలీసులు కూడా వరద దాటకుండా బందోబ స్తు ఏర్పాటు చేశారు. పట్టణ విజయకుమార్ ఆదేశాల మేరకు భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. ఎవరిని అటు వైపు వాహనాలను వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామస్తులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



# వివాహ వేడుకలో పాల్గొనీ ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** తెలంగాణ రాష్ట్ర సమాచార (హక్కు)కమిషన్(ఆర్టీఐ)అయోధ్య రెడ్డి మేనకోడలు వివాహ వేడుకలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యలతో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మరియు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య మహేందర్ రెడ్డి,మదర్ డైరీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ బోయిని నాగరాజు, తుర్కపల్లి ప్రెస్ రిపోర్టర్లు, మరియు డాక్టర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిప్యూటీ కలెక్టర్,ఎమ్మార్వో ,ఆర్ ఐ,వివిధ పార్టీల నాయకులు,కుటుంబ సభ్యులు, తదితరులు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించటం జరిగింది.

# డిసిసిబి, పాక్స్ పదవీకాలం పొడిగింపు

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘులు (పాక్స్) జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ)పాలకవర్గాల పదవీకాలన్ని మరొక 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# 80 వేల ఎల్ఓసీ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణానికి చెందిన బొల్లు ఎల్లేష్ ప్రమాదవశాత్తు కాలు విరిగినందున చికిత్స నిమిత్తం 80,000 రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ వాయిస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, హెూలీయ దాసరి రాష్ట్ర నాయకులు టాంటం జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కొత్తపల్లి యాదగిరి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రా రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాలే మల్లేష్, మాజీ ఎంపిటిసి బూడిద రాములు గౌడ్, పెంటయ్య, నరసయ్య మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్ళికి సహాయం

**- పుస్తె మెట్టెలు అందించిన బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను యాదవ్**

**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండల్ పరిధిలో గల ఎపురి లక్ష్మమ్మ రమేష్ దంపతుల కూతురు రాజ్యలక్ష్మీ వివాహానికి తన వంతు సహాయంగా పుస్తె మెట్టెలు అందించిన నందిగామ మండల్ యువ నాయకులు బిసి సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను యాదవ్ ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సదర్ శ్రీను.. ఈ కార్యక్రమంలో బిసి సేన నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

### - తెలిపిన ఆవుల లక్ష్మీనారాయణ యాదవ్ టిఆర్ఎస్వి నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఆవుల లక్ష్మీనారాయణ యాదవ్ వారి అభిమాన లీడర్ అయిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి తెలిపినారుఉద్యమ సమయంలో గాదరి కిషోర్ టిఆర్ఎస్వి నాయకులను ప్రోత్సహించడంలో వారి సేవలను గుర్తుకు చేసినారుఆయన వెంట టిఆర్ఎస్వి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**తొలి అక్షరం/హనుమకొండ ఆగస్టు 14:** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం 58 వ డివిజన్ పరిధి వడ్డేపల్లి లో ఏ.ఈ నరేందర్ రాజు, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి విజయ్ కుమార్, తాళ్లపల్లి రవీందర్, మండల సమ్మయ్య, తాళ్లపల్లి మేరీ లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన ఇమ్మడి శోభ ఇంటి నిర్మాణ భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిచేకూర్చేందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు.వార్డ్ ఆఫీసర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి ప్రసన్నకుమార్, పాస్టర్ నల్ల రాజు, కాలనీవాసులు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంలో ఘనంగా బోనాల పండుగ



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** ఇంద్రపాలనగరంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ ముత్యాలమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో ఆడపడుచులందరూ ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చి ప్రతి సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా పాడిపంటలు పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శివగల్ల ముత్యాలు, గౌరవ అధ్యక్షులు ఈర్లపల్లి మల్లయ్య, చిన్నలచి సాయిలు, చిన్నలచి మల్లయ్య, మంటి భిక్షమయ్య, రుద్రాల గోపాల్,మంటి మల్లేశం,సిరిపంగి గణేష్ ,రుద్రాల అశోక్,గొల్లేపల్లి గణేష్,ఈరపాక యాదగిరి, మంటి శివకుమార్,శివగళ్ల జ్ఞానేశ్వర్,రుద్రాల విక్కీ,శివగళ్ల సంపత్,మంటి విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం రోజు వివిధ వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నేతలు.
- డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామ ప్రజలకు త్వరలో ఒక శుభవార్త అందనుందని, గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. గురువారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పలువురు కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్ సునీతతో కలిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే సంపూర్ణ సహకారంతో ఈ సమస్యను పరిష్కరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ?ఈ డంపింగ్ యార్డ్ కారణంగా గ్రామంలో పర్యావరణ సమస్యలు, దుర్వాసన వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యంగా సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ తో నాయకులు ఈ సమస్య పరిష్కారం కోసం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శనంలో త్వరలోనే డంపింగ్ యార్డ్‌ను తరలించి, సోలిపూర్ గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వారు ఆరా తీశారు. ఈ పరిశీలనలో సీనియర్ నాయకులు రఘు నాయక్, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, సర్వర్ పాషా, గోపాల్ నాయక్, అనిల్, జంగారి రవి, ఇస్తాక్ తదితరులు పాల్గొన్నారు.? ఎమ్మెల్యే చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి

- జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సైబర్ వారియర్లకు టీ షర్ట్ లను అందజేసిన.... జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్...
- టీ షర్టులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ నుండి పంపడం జరిగింది.



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 14:** జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు వ్యవస్థలో ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక ప్రత్యేక సైబర్ వారియర్ ను నియమించి, ఆయా పరిధిలో జరుగుతున్న సైబర్ నేరాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది.సైబర్ వారియర్స్ తమ స్టేషన్ పరిధిలో వచ్చిన ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి,సాక్ష్యాలను సేకరించి,వాటిని జిల్లా సైబర్ సెక్యూరిటీ విభాగానికి డైరెక్ట్ చేసే బాధ్యతలు నిర్వర్తిస్తారు.ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఫోన్ కాల్స్ ద్వారా జరుగుతున్న మోసాలను నివారించేందుకు ప్రజలలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని,సైబర్ వారియర్స్,ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి,నిందితులను గుర్తించి చర్యలు చేపట్టాలని,సైబర్ క్రైమ్‌కు సంబంధించిన తాజా పద్ధతులు,సాంకేతికతలను నిరంతరం నేర్చుకుంటూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, సైబర్ క్రైమ్ డీఎస్పీ కె. శ్రీనివాస్,ఎస్ఐ బి. కరుణాకర్,పోలీసు స్టేషన్ల సైబర్ వారియర్లు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గ్రామాలు

- నిధులు లేక కుంటుపడిన గ్రామాల అభివృద్ధి
- ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** రాష్ట్రంలో ఉన్న గ్రామాల్లో ఇంచార్జి అధికారుల పాలనలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో సమస్యలు పేరకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బాక గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు. దుబ్బాక గ్రామంలో రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడడంతో వర్షం నీరు చేరడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. అదేవిధంగా సుందరయ్య కాలనీ లో డ్రైనేజీ లేకపోవడం వల్లన ఇండ్ల మధ్యనే డ్రైనేజీ నీళ్లు ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.నీళ్ల ట్యాంక్ మెట్లు సరిగ్గా లేకపోవడంతో ట్యాంక్ ను గత మూడు సంవత్సరాలుగా శుభ్రం చేయకుండా అదే వాటర్ ను సప్లై చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాలు గ్రామాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. గ్రామంలో సర్వే అనంతరం గ్రామ సమస్యలను పరష్కరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానగొండ రాము మెట్టు శ్రవణ్, నాయకులు గుండాల నరేష్, లెనిన్ గుండాల ప్రసాద్, గుండాల అనిల్,కంబాలపల్లి మచ్చ గిరి,గట్టు మహేష్, గట్టు సుందర్, గట్టు జ్యోతిబసు, గుండాల నరేష్,పుట్టలఉదయ్, పైళ్ల చింటూ, టంటం శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేశ్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగిస్తాం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం గ్రామ సమస్యలతో పాటు భువనగిరి డివిజన్ వ్యాప్తంగా రైతాంగానికి సాగు నీరు అందించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన అనే ఉద్యమాలకు నాయకత్వం వహించి ముందుండి పనిచేసి ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ మృతికి సిపిఎం పార్టీకి, పజా ఉద్యమాలకు తీరని లోటని వారి స్ఫూర్తితో ఎర్రజెండా రాజ్యం కోసం ప్రజా ఉద్యమాలను ఉధృతంగా కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా తెలియజేసినారు.గురువారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ రసాల వెంకటేశ్ తొమ్మిదవ రోజు కార్యక్రమం సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ అధ్యక్షతన జరగగా సభకు ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఇంకా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏషాల అశోక్ , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, ఐలు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు డా.బొల్లెపల్లి కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, డిబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ దూదిమెట్ల రాజేశ్వరి, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మధ్యపురం బాల్ నరసింహ, గ్రామ నాయకులు ఉడుత విష్ణు, నరాల చంద్రయ్య, ఉడుత వెంకటేష్, నరాల కృష్ణ, నరాల వెంకటేష్, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ తోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ముక్కామల దుర్గయ్య కూతురు వివాహము చౌటుప్పల్ లోని ఎస్ఎంఎస్ సార్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన నల్ల యాదయ్య కుమారుని వివాహము చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగిందిరామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన బొక్క శ్రవణ్ రెడ్డి కుమార్తె వివాహము నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని ఎస్ఎల్ఎస్ సార్ గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన నోముల తరుణ్ వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమాలలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు దోమల సతీష్ గాదె పారిజాత జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచులు పిట్టె కృష్ణారెడ్డి బందెల యాదయ్యానాయకులు ముక్కామల సత్తయ్య ఆవుల నరేందర్ జెట్టి శివప్రసాద్ ఆవుల శ్రీధర్ గంగుల రాఘవరెడ్డి ఇంద్రపాలనగరం గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాస్ విక్రమ్ గుండు నరేష్ గొలుసుల సత్తి చిన్న పాక రమేష్ చిప్పలపల్లి రవి. నల్ల సైదులు ముక్కామల భూపాల్ నోముల లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది

# షాద్ నగర్ పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ విజయవంతం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సూచనలతో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం భాగంగా తిరంగా ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ స్టేషన్ రోడ్‌లోని ప్రతి దుకాణానికి జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అసెంబ్లీ తిరంగా యాత్ర ఇన్‌చార్జ్ చెట్ల వెంకటేష్ నేతృత్వంలో, పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ అధ్యక్షతన, ఫరూక్ నగర్ అధ్యక్షుడు శ్రీ పిట్టల సురేష్ సమక్షంలో జరిగింది.ర్యాలీ మరియు జెండా పంపిణీలో పాల్గొన్న ప్రముఖ నాయకులు:రాష్ట్ర యువ మోర్చా నాయకులు ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మఠం ఋషికేష్,బోయ కురుమన్న, శ్రీనివాస చారి, మరియు జంబుల నర్సింహులు , గజ్జల ప్రవీణ్, మంగాదేవి, గుంటి అనిత,బాలరెడ్డి, రంగన్న గౌడ్, కాసోజు శివ, మాల్చాలం రాము, దివిటీ వెంకటయ్య, శివశంకర్ , వికాస్, లింగారం సాయి, గుడాల రమేష్,, మధు ,సురేష్, శివ,లక్ష్మణ్ తదితరులు. పాల్గొన్నారు.

## విద్యార్థి తల్లికి ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులు



**తొలి అక్షరం/షాద్‌నగర్, ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు), కుంటబడిలో ప్రైవేట్ అటెండర్‌గా పనిచేస్తున్న అర్చన కుమారునికి అపెండిక్స్ ఆపరేషన్ కోసం సుమారు రూ. 40,000 నుండి రూ. 50,000 అవసరం అయ్యింది. ఆమె ఆర్థిక పరిస్థితిని గమనించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, ఉపాధ్యాయ బృందం కలిసి రూ. 30,500 సేకరించి అందజేశారు. ?ఈ డబ్బుతో దిలీప్ చందర్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించి, మందులు, ఇతర ఆసుపత్రి ఖర్చులను చెల్లించారు. తమ ఉదార స్వభావాన్ని చూపినందుకు ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ అభినందించారు. అలాగే, ఆసుపత్రి ఖర్చులను తగ్గించినందుకు డాక్టర్ దిలీప్ చందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మరిపెడ బంగ్లా బస్టాండ్‌లో మహిళ బ్యాగు చోరీ

**- చాకచక్యంగా గంట వ్యవధిలోనే మహిళకు బ్యాగును అందించిన పోలీసులు**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బురహాన్ పురం నుండి మరిపెడ బంగ్లా బస్టాండ్ కి వచ్చిన మహిళ తాటికొండ మంజుల అనే ఒక మహిళ బ్యాగు పోయిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వారు వెంటనే మరిపెడ పోలీసువారికి విషయాన్ని తెలియజేసిన వెంటనే విషయాన్ని తెలుసుకొని గంట వ్యవధిలోని వారి బ్యాగును వారికి చాకచక్యంగా తిరిగి ఇచ్చారు ఆ బ్యాగులో ఆండ్రాయిడ్ ఫోన్ ?20,000 ఖరీదు మరియు డాక్యుమెంట్స్ డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్స్ ఉన్నాయి

## బీజేపీ నాయకులు కోలుకూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం

**- పాల్గొన్న సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి.**

**తొలి అక్షరం/సంగారెడ్డి ,ఆగస్టు 14 :** 79వ స్వతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్గర్ తిరంగా కార్యక్రమం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పిలుపు మేరకు,గురువారం సంగారెడ్డి జిల్లా రథసారథి శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మార్గదర్శకంలో, కోలుకూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు అసెంబ్లీ, పటాన్చెరు పట్టణంలో, జిల్లా యువ మోర్చా శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర, జిల్లా నాయకులు, అలాగే భారీ సంఖ్యలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచి, పూలమాలలు సమర్పించారు.

## జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/చిట్యాల, ఆగస్టు 14 :** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి జన్మదిన వేడుకలను చిట్యాల మండలం యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఘనంగా నిర్వహించడం జరిగింది.తిరుపతన్న కేక్ కట్ చేయుట అనంతరం శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ,మండల నాయకులందరూ తిరుపతన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య , యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , చిట్యాల టౌన్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య ,సీనియర్ నాయకులు చిలుముల రాజమౌళి ,శనిగరపు మొగిలి , గుర్రపు అశోక్ ,గుర్రపు నర్సయ్య ,మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్, బుర్ర మల్లేష్, యువజన నాయకులు బొమ్మ కిరణ్ గౌడ్ ,అందుకుల రాజు ,గోల్కొండ నాగరాజ్ ,కాంచు శ్రీకాంత్ ముష్క నాగరాజ్ ,మహేష్ ,నీలేష్ ,పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా బోనాల పండుగ

**● సర్కారు బోనమెత్తిన రామన్నపేట తాజా మాజీ సర్పంచ్... గోదాసు శిరీష పృథ్విరాజ్.**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** రామన్నపేట మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను ప్రారంభించిన స్థానిక మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్విరాజ్ ... సర్కారు బోనంను వ్యాప ఆకులు పసుపు, కుంకుమలతో అలంకరించుకుని దప్పులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ముత్యాలమ్మ తల్లి కి నైవేద్యంగా సమర్పించి బోనాల ఉత్సవాలను ప్రారంభించారు. కక్కిరేణి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ జరిగినది.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, ఆకవరపు మధుబాబు.బేకం నిఖిల్ స్వామి ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్,ఎండి రెహాన్ వనం చంద్రశేఖర్ సాల్వేర్ రోజా లింగం ,మాజీ వార్డు సభ్యులు లెంకల జ్యోతి ప్రవీణ్ మిర్యాల ప్రమీల మల్లేష్ గొలుసుల ప్రసాద్, లగోని యాదయ్య ఎండి నాసర్ ఏటెలి సునీత శ్రీనివాస్, కొమ్ము సుస్మిత శేఖర్ బడుగు రఘు గాదె నరేందర్ పుర ప్రముఖులు గోదాసు సుగ్రీవులు బందెల రాములు,గర్కా సత్యనారాయణ వీరమల్ల వెంకటయ్య, కందుల హనుమంతు, వనం బిక్షపతి, లవణం ఉపేందర్, గోదాసు శ్రీమాన్ నారాయణ శివరాత్రి రమేష్ దండుగుల సమ్మయ్య బాలగోని మల్లయ్య గాదె మల్లయ్య ,బొడ్డు సాలయ్య, గంగపురం యాదయ్య, గంగపురం వెంకటయ్య మేడి శంకర్ పాండురంగ చారి, ఊటుకూరి శ్రీను గోదాసు శీను సైదాచారి పల్లపు సమ్మయ్య లవణం సాయి గురుకు శివ కొక్కు అజయ్ పాల్గొన్నారు..

## నిరుపేద వృద్ధ దంపతులకు బనిశెట్టి విజయ దోమతెర పంపిణీ..

**● నిరుపేద వృద్ధులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఆదుకోవాలి**



**తొలి అక్షరం/ కేసముద్రం ఆగస్టు 14:** మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం స్టేషన్లో మార్కెట్ యార్డ్ లో ఉంటున్న నిరుపేద కుటుంబానికి పిడిఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ వెంకటేష్ దోమతెర అందేయడం జరిగింది కూలి పని కోసం వృద్ధ దంపతులైన లారెన్స్ కుటుంబం కొన్ని సంవత్సరాలుగా స్థానికంగా నివాసముంటు కూలి పనులు చేస్తూ జీవిస్తుండగా వీరికి సొంత ఇల్లు లేక స్థానిక మిల్లులలోని ఒక రేకుల షెడ్డు కింద ఉంటున్న వీరు గత కొన్ని రోజులుగా రాత్రిపూట నిధుర లేక ఆరోగ్యం సహకరించక ఆహారం సరిగా లేకపోవడంతో,ఇబ్బంది పడుతుండగా దోమల నివారణ కొరకు దోమతేర,మెడిసిన్ కు కొంచెం ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు ,నిరుపేదలు వృద్ధులైన వీరిలాంటి కుటుంబాలకు ఇందిర ఇండ్లు కట్టించి ప్రభుత్వం వారు అధికారులు గుర్తించి తగు సహాయం అందించి భరోసా కల్పించాలని వారు కోరారు

## కాసోజు శ్రీకాంతాచారి జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** ఆగస్టు15న కాసోజు శ్రీకాంతాచారి జయంతి. వారు1986 ఆగస్టు 15న మోత్కూరు మండలం పోడిచేడు గ్రామానికి చెందిన వెంకటచారి-శంకరమ్మ పుణ్యదంపతులకు భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన రోజున జన్మించాడు. అందుకే శ్రీకాంత్ డు చరిత్ర పుటల్లో నిలిచాడు.ఇతనికి రవింద్రాచారి అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. వీరిది సాధారణ విశ్వకర్మ కుటుంబం తండ్రి వడ్రంగి శ్రీకాంతాచారి సమాజసేవలో ముందు ఉండేవాడు. రాజకీయాలంటే ఆసక్తి ఎక్కువ ఎందుకంటే నన్ను రాజకీయ సభలకు, సమావేశాలకు తీసుకెళ్లే వాడు వీరితో ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ లోని పూక్కట్ నగర్ లో వీరి రూమ్లో కూడా నేను ఉండటం మైంది అలా నాకు కూడా రాజకీయాలంటే ఆసక్తి పెరిగింది. నాపై కొన్ని ఉద్యమకేసులు నమోదు అయినవి.కాసోజు శ్రీకాంతాచారి మరణం అనతరం వారి కుటుంబానికి సహాయం అందలెదు. కాసోజు శ్రీకాంతాచారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల లో చేర్చాలి వీరి జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి.అప్పుడే శ్రీకాంతాచారి మరణానికి అర్ధం విలువ ఉంటుంది మరియు 1200 వందల మంది అమరులకు, ఉద్యమకారులకు న్యాయం చేయగలరని మేము ప్రభుత్వానికి కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమ కారుడు దామరోజు వీరాచారి.



## యాదగిరిగుట్టలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వైకుంఠ ద్వారం పాదాల నుండి యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఈ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఏఐసీసీ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు,ఓట్ చోర్, గద్దె చోర్ అనే నినాదంతో ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించినట్లు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగాన్ని కాపాడాలనే లక్ష్యంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చెప్పటం జరిగిందన్నారు. భారతదేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, దొంగ ఓట్లతో మోడీ గద్దెనెక్కారని అన్నారు. దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీని గద్దె దించేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. చనిపోయిన వారిని చనిపోయినట్లు బ్రతికున్న వారిని చనిపోయినట్లు చూపిస్తూ ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. అందుకే గురువారం రోజు ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించాలని వినతి



**తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగస్టు 14:** సమాచార హక్కు చట్టం- 2005 ను జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో సమర్ధవంతంగా అమలు చెయ్యాలని, సమాచారం కోరిన దరఖాస్తు దారులకు సకాలంలో, వీలైనంత త్వరగా సమాచారం ఇవ్వాలని , చట్టంలోని సెక్షన్లు,నిబంధనలను అనుసరిస్తూ సమాచారం ఇవ్వాలని, జిల్లా పరిధిలో పంచాయతీ రాజ్ శాఖ లోని ప్రతి ఉద్యోగికి, ముఖ్యంగా గ్రామ పంచాయతీ స్థాయిలో విధులు నిర్వర్తించే పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇచ్చే క్రమంలో అనుసరించే నియమ నిబంధనలు,,పాటించే సెక్షన్లు, గడువు వివరాలు,రుసుముల వివరాలుపై అవగాహన కల్పించాలని,వారికి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, అనుభవం,అర్హత ఉన్న వారితో శిక్షణ ఇప్పించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి కోరినారు. అప్పిలేట్ అధికారి వెంకయ్య కి సమాచార హక్కు చట్టం -2005 బుక్ ను వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాధకృష్ణారెడ్డి ద్వారా అందించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి త్వరలో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గా నిర్వహించవలసిన రికార్డులనునిర్వహించేలా, సమాచారం కోరిన వారికి సకాలంలో సమగ్రంగా సమాచారం ఇవ్వడం పై అవగాహన కల్పిస్తామని అన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 14:** ఆగస్ట్ 15 నాడు జెండా ఆవిష్కరించడానికి మరియు జనవరి 26 నాడు జెండా ఎగరవేయడానికి తేడా ఏంటో తెలుసా..? ఖచ్చితంగా అన్నీ తెలిసిన మేధావులం.. తెలిసి తప్పు చేయొద్దు తెలవకపోతే తెలుసుకొని సరిదిద్దుదాం.. మరచిపోవద్దు.ఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజున దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. అయితే ఆగస్టు 15న జెండా ఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవిష్కరించడానికి మధ్య చిన్న తేడా ఉంది. ఆ తేడా ఏమిటో తెలుసుకుందాము.ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్ట్ 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను క్రిందికి దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకిలాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది.గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు.ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు. (గమనిక: జనవరి 26 నాడు జెండాను ముందుగా కర్ర/పోల్ కి పైన కట్టి ఉంచుతాము.ఆగస్ట్ 15 తేదీన జెండాను కింది నుండి పైకి లాగుతాము అనేది గమనించాలి).దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జండా ఎగురవేయడానికి.. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు.అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహొన్నత జెండాను ఆవిష్కరిస్తారు.అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే..స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారు గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు.ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే .. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి.స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు.(చదువుకున్న వాళ్లకు కూడా చాలా వరకు తెలియదు).కావున ఈ విషయాన్ని మన వాళ్లకి అవగాహన కల్పించడం మన బాధ్యతగా భావించండి. ముఖ్యంగా విద్యార్దులకు తెలియజేయవలసిన అవసరం ఉంది.

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున -కథ కన్నా..కథనంతో సాగించిన తీరు అద్భుతం


రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమిర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు.




రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్థం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్థంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్స్ట్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉర్రూతలూ గిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమిర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.


# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

# మృణాల్ కి కౌంటర్ ఇచ్చిన బ్యూటీ



మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీ ఇతర భాషల్లోనూ వరుస సినిమాలు చేయడం వల్ల బిజీ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకుంది. సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో స్ట్రగుల్స్ ఎదుర్కొన్న మృణాల్ ఠాకూర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. సోషల్ మీడియాలో ఆమె రెగ్యులర్‌గా ఏదో ఒక కారణం వల్ల వివాదాస్పదం అవుతూనే ఉంటుంది. తాజాగా మృణాల్ ఠాకూర్ గతంలో చేసిన ఒక వ్యాఖ్య కారణంగా తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం మృణాల్ ఒక కార్యక్రమంలో భాగంగా అర్జత్ తనేజాతో మాట్లాడుతున్న సమయంలో కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా అంటూ ప్రశ్నించింది. అదే సమయంలో ఆమె బిపాసా ను బాడీ షేమింగ్ చేసింది. సొంత బ్రాండ్ ఉన్న సచిన్ కాబోయే కోడలు బాడీ షేమింగ్ వ్యాఖ్యలతో మృణాల్ వివాదాస్పదం ఆ సమయంలో మృణాల్ కి పెద్దగా ఫేమ్ లేదు, ఆ వ్యాఖ్యలను జనాలు పెద్దగా పట్టించుకోలేదు. ఎప్పుడైతే ఆమెకు ఫేమ్ వచ్చిందో, ఎప్పుడైతే ఆమె సినిమాలు జనాల్లోకి వస్తున్నాయో అప్పటి నుంచి బిపాసా గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలు సైతం మళ్లీ వార్తల్లోకి రావడం మొదలు అయింది. జనాలు ఆమె యొక్క వ్యాఖ్యలను తిరిగి షేర్ చేయడం ద్వారా వివాదాస్పదం అయింది. ఒక అమ్మాయి అయ్యి ఉండి మరో అమ్మాయి గురించి అలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. బిపాసా వంటి స్టార్ హీరోయిన్, ఆమె ఫిజిక్ ఎంతో మందికి ఆదర్శంగా ఉంటుంది. అలాంటి హీరోయిన్‌ను ఎలా మీరు బాడీ షేమింగ్ చేస్తారు అంటూ ట్రోల్స్ మొదలు అయ్యాయి. బిపాసా సోషల్ మీడియా పోస్ట్ వైరల్ మృణాల్ వ్యాఖ్యల గురించి ఇన్ని సంవత్సరాలు పట్టించుకోని బిపాసా ఎట్టకేలకు స్పందించింది. బాడీ షేమింగ్ గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ అన్నట్లుగా బిపాసా సోషల్ మీడియా ద్వారా స్పందించింది. బలమైన మహిళలు ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటారు, అందమైన స్త్రీలు మనం బలంగా ఉండాలి అనుకుంటారు.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్


ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ




సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్థంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్థంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్థంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్థానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్సులు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.

# కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్

బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు- మంచి కలెక్షన్లు రాబట్టింది.




# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు

బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహా'లో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

